సల్కాలాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఖిల్లా ఘణపురం/పాన్‌గల్ జనవరి 23: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఎక్సైజ్‌శా ఖమంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ఖిల్లా ఘణపురం మండలంలోని సల్కాలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ మల్లురవి, కలెక్టర్ ఆదర్శ్ సుర భితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలని , ఇంకా ఎవరైనా మిగిలి పోయిఉ పేర్లు జాబితాలో లేకున్నా నమోదు చేసుకునేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేవలం వనపర్తి జిల్లాకే రూ.175 కోట్ల నిధులు కేటా యిచినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడారు. అంతకు ముందు పాన్‌గల్ మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మంత్రి జూపల్లి కలెక్టర్‌తో కలిసి ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. అనంతరం 61మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆయా కార్యక్రమాలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో సుబ్రమణ్యం, ప్రత్యేకాధికారి సుధీర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్, మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, మాజీ విండో వైస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోపాల్‌రావు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే దేశాభివృద్ధి

- కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

జిల్లా మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ చేస్తున్న కలెక్టర్,ఎమ్మెల్యే

గద్వాల, జనవరి 23 : మహి ళు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని దౌదర్‌పల్లి మెడికల్ కళాశాల వద్ద రూ.5కోట్ల వ్యయంతో నిర్మించే జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి గురువారం కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహి ళు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఏడాది పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్ కుట్టేందుకు అవకాశం క ల్పిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాకు ఏడువేల ఇండ్లు మంజూరు కాబోతున్నందు న ఇండ్ల నిర్మా ణానికి అవసర మైఖ ఇటుకల తయారీ యూనిట్లు మహిళా సంఘాలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం ఎకరా 15గుంటల్లో రూ.5కోట్లతో నూతన భవన నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పంచాయతీ రాజ్ ఈఈ దామోదర్‌రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్య క్షురాలు సంగీత నాయకులు బండారి భాస్కర్, గడ్డంకృష్ణారెడ్డి, రామన్‌గౌడ్, చెన్నయ్య, రమేశ్‌నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చదువుతోనే మెరుగైన సమాజం

వనపర్తి టౌన్, జనవరి 23: చదు వ్తోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి వి.రజిని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నాగరవంలో ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే బాలుర ఆశ్రమ పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరు కోవాలన్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనాలు నడి పేం దుకు లైసెన్స్ , హెల్మెట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మైనర్లకు వివాహాలు చేస్తే బాధితులకు శిక్షలు తప్పవన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. సమాజంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా నేరాలు రూపుమారాయని ఇందుకు సైబర్ నేరాలతో ప్రజలను మోసాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాన్నారు. అదేవిదంగాట ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులకు, మహి ళలకు, వరద బాధితులకు రూ.3లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అన్నారు. త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పోందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేసి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య, విశ్రాంత ఎంఈఓ, పారాలీగల్ వాలం టీ ధర్మారెడ్డి, పాఠశాల హెచ్ఎం శ్రీవేణి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

తేది: 22-01-2025

బహిరంగ ప్రకటన

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచి శ్రీమతి గంగారి భవ్య, భర్త: జి.జగపతి బాబు యొక్క ఫైల్ **నెం. 7001290001736**ను లీగల్ ఒపీనియన్ కొరకు నాకు అప్పగించినదని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నాను. దాఖలు చేసిన డాక్యుమెంట్లలో రెండు లింక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీ అనగా శ్రీనివాస్‌పూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, వనపర్తి టౌన్ మండలం మరియు మున్సిపాలిటీ, జిల్లా మరియు SRO వనపర్తి పరిధిలోని సర్వే నెం. 105, 186, 187, 189/A/B, 190/A/B/C/D, 191/A/B, 192/A, 193/Cలో 133.33 చ.గజాలు లేదా 101.93 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నెం. 273 యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 272, **దక్షిణం:** ప్లాట్ నెం. 274, **తూర్పు:** 20' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నెం. 268కు సంబంధించి శ్రీమతి రత్నావత్ కమలమ్మ పేరున T.శంకరయ్యచే ఎగ్జిక్యూట్ చేయబడిన **నెం. 5130/2005, తేది: 27-08-2005** మరియు శ్రీ M.శంకరయ్య పేరున శ్రీ కె.సాయన్న ద్వారా ఎగ్జిక్యూట్ చేసిన **నెం.5171/1998, తేది: 16-09-1998** కలిగిన సేల్‌డీడ్స్ ఉన్నవి. విచారణ సమయంలో ఒరిజినల్స్ పోయినవని తెలియజేశారు.

డాక్యుమెంట్ల అక్రమ స్వాధీనంలోగల వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. పోయిన డాక్యుమెంట్ ఆధారంగా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఏవైనా వ్యవహారాలు కుదుర్చుకుంటే వారి స్వంత నష్టభాధ్యపై చేసినట్లవుతుంది మరియు అటువంటి వ్యవహారాలు పరిగణించబడవు.

పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ చిరునామాలో వాటిని అందజేయాలి.

సదరు ఆస్తిపై ఎవరికైనా ఏదేని క్లైయిమ్/ప్రయోజనం/వివాదం ఉన్నట్లయితే నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి క్లైయిమ్ అనుమతించబడదు.

సం/- T.N. హరిప్రియ, అడ్వకేట్
కౌన్సెల్ ఫర్ LICHFL HYA 0006
ఇం.నెం. 2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ, సర్వే ఆఫ్ ఇండియా ఎదుట, ఉప్పల్ రోడ్, హైదరాబాద్-500 039, **ఫోన్: 9848219788.**

అనర్హులకు అందలం

- జాబితాల్లో అర్హుల పేర్లు గల్లంతుపై అధికారుల నిలదీత

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ , జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులు అర్హులకు కాకుండా అనర్హుల పేర్లను జాబితా నమోదు చేయడంతో గురువారం జోగుళాంబ గ ద్వాల, వనపర్తి జిల్లాల్లో నిర్వహించిన గ్రామ సభలు 'సంగ్రామ' సభలుగా మారాయి. దీంతో అధికారులు గ్రామ, వార్డుల సభల్లో ఒక్కొక్కరిగా పిలిచి తూతూమంత్రంగా సభ నిర్వహించి తిరిగి దర ఖాస్తులను స్వీకరించి ముగించారు.

☛ అయిజ మున్సిపాలి టీలోని 11వ వార్డులో కాంగ్రెస్ సర్కారు అనర్హుల పేర్లను రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు గుర్తించి నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడుతూ వార్డు సభను బహి ష్కరించారు. మున్సిపల్ చైర్మన్ దేవన్న వార్డు సభ ప్లెక్సీలో తన ఫొటో ఎందుకు ప్రచురిం చలేదని అ ధికారులను నిలదీసి, సభలో పాల్గొనకుండా వెళ్లిపోయారు.

అయిజ మున్సిపాలిటీలోని 11వ వార్డులో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

☛ మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామంలో 1,460 ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి పంపిస్తే కేవలం 620 మాత్ర మే ఎట్లా వస్తాయని అధికారులను ప్రశ్నించారు.

☛ ఇటిక్యాల మండలంలోని నక్కలపల్లె, సెనిగపల్లె, ఉదండా పూర్, బుడ్డారెడ్డిపల్లె గ్రామాల్లో జాబితాలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు రావడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల కోపాన్ని తగ్గించడానికి అధికారులు నానా తంటాలు పడ్డారు.

రేవల్లి గ్రామ సభలో అధికారులతో వాదిస్తున్న గ్రామ ప్రజలు

రాజోళి మండలం పెద్ద ధన్వాడలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అర్హులకు పథకాలు వర్తింపజేయాలి

30వ వార్డు సభలో అధికారులను నిలదీస్తున్న వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, జనవరి 23 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 30 వార్డులో గురువారం నిర్వహించిన వార్డు సభలో ఆయన అధికారులను అధికారులను నిలదీశారు. నిజమైన పేదవారిని ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడంలో అధికారులు విస్మరించి నయవంచనకు గురి చేశారన్నారు. గతంలో అర్హులు కానీ వారి జాబితాను తయారు చేశారని, మొత్తం 152మంది దరఖాస్తులు చేసుకోగా 40మందిని మాత్రమే ఎంపిక చేశారని, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్తిస్థాయిలో విఫలమయ్యారన్నారు. వార్డులలో టాం టాం వేయించలేదని, ఏవైనా సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్డు సభలో అరుణ్‌కుమార్, అశోక్ కుమార్, కమిటీ సభ్యురాలు ముక్తాదర్, తిరుపతయ్య, లక్ష్మీ, హిమబిందు, మురళి, రమణ, శివాజీ పాల్గొన్నారు.

☛ రాజోళి మండలంలోని పెద్ద ధన్వాడలో నిర్వహించిన గ్రామసభలో అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కంపెనీ యాజమాన్యం పరికరాలను గ్రామానికి తెస్తుడడంతో ప్రధాన రహదారిపై గుంతలు తవ్వి అడ్డుకున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దస్తగిరి గ్రామస్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజోళి ఎస్సై ఎఫ్ఐఆర్ చేశారని అలా ఎందుకు రైతులపై కేసులు నమోదు చేశారని గ్రామసభలో అధికారులను రైతులు అడ్డుకున్నారు.

☛ వడ్డేపల్లి మండలంలో రామా పూర్‌లో జరి గిన గ్రామ సభలో 547 ఇందిరమ్మ ఇండ్లు, 98 రేషన్ కార్డులు, 27 ఆత్మీయ భరోసాకు ఎంపికైనటు సభలో చదివి వినిపిం చానే ప్రజల్లో అలజడి నెల కొంది. 547 ఇందిమ్మ ఇండ్లు నిజంగా గ్రామానికి ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కాకి తెక్కలు చెబుతుందని ప్రశ్నించారు.

☛ వీపనగండ్ల మండలంలో సంగినేనిపల్లి, పల్గర్ పూల గ్రామా ల్లో నిర్వహించిన గ్రామసభల్లో సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ప్పటికి దరఖాస్తులు సేకరించడంలో నిర్లక్ష్యాన్ని చూస్తుంటే.. ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపిం చడం లేదని బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

☛ పెద్దమందడి మండలంలోని జంగమాయిపల్లి గ్రామంలో నిర్వ హించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు జాబితా అంతా తప్పుల తడకగా ఉందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామస్తులు సభలో అధికారులను నిలదీస్తుంటే ఇది ఫైనల్ లిస్ట్ కాదు తిరిగి దర ఖాస్తు చేసు కోవాలని చెప్పడంతో ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులు ఎక్కడ పోయాయని కొంత మంది అసహనం వ్యక్తం చేశారు. ఈ గ్రామసభలో ఏర్పాటు చేసిన బ్యానర్‌లో స్థానిక ప్రజాప్రతినిధుల ఫోటోలు లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. కనీసం ప్లెక్సీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి , ఎంపీ మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిల ఫొటోలు లేకుండా ప్లెక్సీ ఏర్పాటు చేయడంపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.

☛ రేవల్లిలో మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అనర్హులకు సంక్షమ పథకాలు అందుతున్నామని ప్రజలు అధికారులను నీలదీశారు. ఈ గ్రామ సభకు జెడ్పీసీఈవో యాదయ్య హాజరయ్యారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఆత్మ కూరు, జనవరి 23 : ఉరేసు కొని యువకుడు ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన పట్టణంలోని బీసీ కాలనీలో చోటుచేసుకున్నది. కాలనీకి చెందిన లోకేష్ (22) తన ఇంట్లో ఎవరూ లేని సయయంలో ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి తల్లిదండ్రులు గతంలోనే మరణించగా సొంత అన్నవదినలతో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. అన్న రామకృష్ణ కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తుండగా మృతుడు లోకేష్ ఫిల్టర్ వాటర్ సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం సమయంలో జరిగిన ఈ ఘటన ప్రేమ విఫలమైన నేప థ్యంలో మృతుడు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలు స్తోంది. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

గట్టులో చోరీ

గట్టు, జనవరి 23 : మండల కేంద్రంలో గురువారం ఉదయం ఓ ఇంట్లో చోరీ జరి గిన ఘటన చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం నర్సమ్మ, కుర్వ సవరప్పలు భార్యాభర్తలు. వీరికి వ్యవసాయంతోపాటు గొర్రెలు కూడా ఉన్నాయి. కాగా నర్సమ్మ కుటుంబ సభ్యులతో కలిసి పొలానికి వెళ్లింది. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పెట్టె తాళం విరగొట్టి అందులో ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఘటన స్థలాన్ని పోలీసులు తనిఖీ చేశారుజ

చేపల వలలో చిక్కుకొని వ్యక్తి మృతి

వనపర్తి టౌన్, జనవరి 23: చేపల వేటకు వెళ్లిన వల కాళ్లకు చుట్టుకొని మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని 6వ వార్డు మెట్టపల్లికి చెందిన వెంకటేశ్ (46) గురువారం మెట్టుపల్లి సమీపంలో నీలిమాని కుంటలో చేపల వేటకు వెళ్లి నీళ్లలో ఉన్న వలకు చుట్టుకొని మృతిచెందాడని చెప్పారు. మృతి చెందిన విషయాన్ని మృతుడి భార్య సువర్ణకు అదే గ్రామా నికి చెందిన బాలరాజు సమాచారం ఇవ్వగా కుంట వద్దకు వెళ్లి చూడగా దుస్తులు చెరువు వద్ద కనబడ్డాయి. వలకు చుట్టుకొని ఉన్నాడని గుర్తించి దవాఖానకు తరలించారు. మృతుడు అప్పటికే మృతిచెందిన వైద్యులు వెల్లడించారని చెప్పారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

చికిత్స పొందుతూ యువకుడు

అలం పూర్ చౌరస్తా, జనవరి 23 : జాతీయ రహదారిపై బుధవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం బుధవారం గద్వాల మండలం కొండపల్లికి చెందిన జయరాములు (20) వృత్తి నిమిత్తం మెకానిక్ కావడంతో కర్నూల్‌కు బైక్‌పై వెళ్లి సామాన్లు కొనుగోలు చేసి తిరిగి గ్రామానికి వస్తుండగా ఇటిక్యాలపాడు స్టేజీ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జయరాములుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే కర్నూల్ ప్రభుత్వ దవా ఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కర్నూల్ దవాఖానలో..

అయిజ, జనవరి 23 : కర్నూల్ ప్రభుత్వ దవా ఖానలో చికిత్స పొందుతూ తిప్పన్న (22) అనే యువకుడు మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసాచారి మున్సిపాలిటీలోని పర్దీపురం గ్రామానికి చెందిన వెంకట్రాములు, పద్మమ్మ దంపతుల రెండో కుమారుడు తిప్పన్న తండ్రి వెంకట్రాములుతో ఈనెల 18న గొర్రెలు మేపేందుకు వెళ్లే విషయమై గొడవపడి, మనస్తాపం చెంది పొలం వద్ద గడ్డి మందు తాగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కర్నూల్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా, గురువారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు జరు పుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అలం పూర్ చౌరస్తా, జనవరి 23 : 44వ జాతీయ రహదారిపై గురువారం గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయా లైన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ఇటిక్యాల మండలం శివరాంపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ ఖాజావలి, శేషు, చిన్నబాబు ముగ్గురు కలిసి ఆటోలో ఇంటి సామగ్రి తీసు కొని కర్నూల్ జిల్లా బెలగాల్ గ్రామానికి వెళ్తుండగా ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో ఉత్తర ఫ్లై వద్ద వెనుకాల నుంచి గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీ కొనడంతో ఖాజావలి, శేషుకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ దవా ఖానకు తరలించినట్లు, చిన్న బాబుకు ఏలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

సాయుధపోరాట యోధుడు నేతాజీ

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అలం పూర్, జనవరి 23 : దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ దళాలను ఏర్పాటు చేసిన పోరాట యోధుడు నేతాజీ సుభా ష్‌చంద్ర బోస్ అని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం అలంపూర్‌లో నేతాజీ సేవా సమితి అధ్వర్యంలో వికాస భారతి సౌజన్యంతో నేజాతీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజ రై ఎమ్మెల్యే ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే, ఆర్ఎస్పీలు మాట్లాడుతూ నేతాజీ అప్పట్లోనే ఎన్నో పదవులను త్యాగం చేసి దేశస్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. దేశ నాయకుల్లో మర ణంలేని వ్యక్తిగా చరిత్ర సృ్కరన్నారు. స్వాతంత్ర్య సాధనలో కోసం ఇండియన్ ఆర్మీని స్థాపించిన మహోను భావుడు నేతాజీ అన్నారు. అజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి స్వాతంత్ర్య సమరంలో తమదైన శైలిలో యువతను ముందుకు నడిపించారన్నారు. అలాంటి వ్యక్తుల గురించి ఎంత మాట్లాడినా చాలా తక్కువేనన్నారు. అంతకు ముందు నిర్వ హిలిచిన కవి సమ్మేళనంలో కవితలను వినిపించిన జిల్లా కవులను శాలువాలు, మెమెంటోలతో నిర్వాహకులతో కలిసి వారు సన్మానించారు. అదేవి ధంగా నేతాజీ జయంతిని ప్రతియేటా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు

నిర్వ హిస్తున్న నేతాజీ సేవా సమితి అధ్య క్షుడు ఇల్లూరి వెంకట్రామయ్యశెట్టిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలును అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకు ముందు లక్ష డప్పులు కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు, ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌లు డప్పులు కొట్టి ఉద్యమ నాయకుల్లో ఉత్తేజం నింపారు.కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమా వెంకటేశ్, వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు సూరి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, శేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు చిన్నయ్య, శ్రీనివాసులు, రమేశ్‌గుప్తా, జితేందర్‌గౌడ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆర్టిజన్స్ కార్మికులను విస్మరించిన ప్రభుత్వం

జెడ్పీ సెంటర్,జనవరి 23 : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ కార్మికులను ప్రభుత్వం విస్మరిస్తోందని బీఆర్ఎస్పీ జిల్లా కోఆర్డి నేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. ఆర్టిజన్స్ కార్మిక ఉద్యోగులు జిల్లాకేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం వద్ద నాలుగో రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వహయాంలో సీఎం కేసీఆర్ 23వేల మంది ఆర్టిజన్స్ కార్మికులను రెగ్యులరైజ్ చేశారన్నారు. ఎన్నికలకు ముందు రేవం తెడ్డి విద్యార్థ తలను బట్టి రెగ్యులరైజ్ చేస్తానని హామీనిచ్చి అధికారంలోకి వచ్చాక 20 వేల కార్మిక ఉద్యోగులను మోసం చేస్తున్నాడన్నారు. ఇంక్రిమెంట్లు, గ్రేడ్ ప్రమో షన్లు కార్మికులకు వర్తింపజే యాలన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీది ఇందిరమ్మ పాలన కాదని నయవంచన పాలనని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు అతికూర్ రహమాన్, ఓంకార్, మాధవ్ పాల్గొన్నారు.

దీక్షలో మాట్లాడుతున్న కురువ పల్లయ్య

కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలి

విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారిని షేక్ యాస్మిన్ బాషా, ఎమ్మెల్యే

వనపర్తి టౌన్, జనవరి 23: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర మైనార్టీ, ఉద్యాన వన సంక్షేమ శాఖ అధికారిణి ఎం.డీ షేక్‌యాస్మిన్ బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఎస్టీ గురుకుల వసతి గృహంలో బుధవారం రాత్రి బస చేశారు. గురువారం ఉదయం విద్యార్థినులతో కలిసి ప్రార్థనకు హాజ రయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి విద్యార్థులతో పాటు అల్పాహారం చేశారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేడీఆర్ నగర్‌లో ఉన్న మైనార్టీ గురుకుల కళాశాలను తనిఖీ చేసి కిచెన్‌ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అష్టలుద్దిన్, కళాశాల ప్రిన్సిపాల్ అవిలారాణి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే గ్రామసభలు

- ఎంపీ డీకే అరుణ

ఆత్మ కూరు, జనవరి 23 : అభివృద్ధిని నిరోధించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని, ఆ విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ సభలు నిర్వహిస్తున్నదని ఎంపీ డీ.కే అరుణ అన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఆవర ణలో అమృత్ 2.ఓ ప